

పొంగి పొర్లుతున్న కుందలమ్మ చెరువు



జలపాతం అందాలు

'కుందలమ్మ'కు జల సిరి

రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటల్లో జలకళ సంతరించుకున్నాయి. మండల పరిధిలోని దొంతి కుందలమ్మ చెరువు అలుగు పారుతుంది. దీంతో జలపాతం అందాలను చూడడానికి గ్రామస్తులు వస్తున్నారు. - శివ్వంపేట(నర్సాపూర్)

క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను సన్మానిస్తున్న ఎస్టీ సెల్ నాయకులు

టేక్మాల్(మెదక్): ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుంచి మండలంలోని పలు తండాలకు బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు బీఆర్‌ఎస్ ఎస్టీసెల్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని తండాలకు రూ.14 కోట్ల 63 లక్షలు బీటీ రోడ్డు పనులను మంజూరు చేశారన్నారు. నిధుల మంజూరుకి కృషి చేసిన మంత్రి హరీశ్ రావు, సత్యవతి రాథోడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వీరప్ప, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు సర్దార్, నాయకులు రమేవనాయక్, బన్సిలాల్, చంద్రశేఖర్, వసంత్, కిషన్ ఉన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నిజాంపేట(మెదక్): 4 రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో ముసురుతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో ఉన్న పాత ఇళ్లలో ఉండొద్దని అన్నారు. ఈ వర్షానికి తడిసిన గోడలు కూలిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివాసం ఉండకపోవడమే మంచిదన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్నవారు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. లేనిచో 100కు డయల్ చేయాలని వివరించారు.

పెండింగ్ పనులు పూర్తి చేసేలా తీర్మానం



మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాస్

చేగుంట(తూప్రాన్): గ్రామంలోని పెండింగ్ పనులు పూర్తి చేసేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. మండల కేంద్రం చేగుంట గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశం సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పారిశుద్ధ్యం, హరితహారానికి ప్రాధాన్యత ఉండాలని సభ్యులు తీర్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేఖ, వార్డుమెంబర్లు యాదగిరి, సురిబాబు, రైసున్నీ సాబేగం, షబ్బీరా, మహేశ్, సరేశ్, పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

టార్గెట్ పూర్తి చేయండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌చారి

శివ్వంపేట(నర్సాపూర్): ఓటరు నమోదుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి అన్నారు. బుధవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు లిస్టులో ఎలాంటి తప్పులు లేకుండా చుడాల్సిన బాధ్యత బీఎల్‌ఓలపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ షఫియొద్దీన్, ఆర్‌ఐలు కిషన్, శ్రీకాంత్ ఉన్నారు.

మౌలిక సదుపాయాల పరిశీలన

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పరిశీలించామని సెక్టార్ అధికారి మధుబాబు అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని శీలాంపల్లి, చండూర్, గన్యాతండా, టోప్యాతండా, బద్యాతండా, సామ్లాతండా, సోమక్కపేట్ గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను పరిశీలించి, ఆ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులతో చర్చించారు.

ఈటలను కలిసిన బీజేపీ నాయకులు

రామాయంపేట(మెదక్): బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బుధవారం పార్టీ మహిళా మోర్చా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని కలిశారు. ఈ సందర్భంగా తాము పలు అంశాలపై హైదరాబాద్‌లో ఈటలను కలిసి చర్చించినట్లు ఆమె తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గణేశ ఆలయ వార్షికోత్సవాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని గణేశ్ నవగ్రహ ఆలయ 41వ వార్షికోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు మెట్టు రాములుశర్మ, గండంబొట్ల రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాత సర్ధన జ్యోతి సుదర్శనందంపతులు ఆలయంలో గణపతి పూజ, స్వస్తివచనం, అఖండ దీపస్థాపన, ధ్వజారోహన, స్థాపితదేవత ఆహ్వానం, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ హోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాజీపేట రాజేందర్ దంపతులతో పాటు గ్రామస్తులు, భక్తులు, ఆలయ భక్త భజన మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కిరాణా షాపుల్లో మద్యం విక్రయాలా ?



సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, సభ్యులు

- సభ్యుల ఆగ్రహం
- అరికట్టాలని డిమాండ్
- వాడీవేడిగా మండల సమావేశం

నర్సాపూర్ రూరల్: కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న మద్యం విక్రయాలను అరికట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి నాయక్ అధ్యక్షతన నర్సాపూర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్‌గుప్తా, రుస్తుంపేట సర్పంచ్ విజయభాస్కర్ మాట్లాడుతూ.. కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయన్నారు. దీంతో అనేక మంది యువకులు మద్యానికి బానిసై పనులకు వెళ్లడం లేదన్నారు. కిరాణా షాపుల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి మద్యం విక్రయాలను అరికట్టాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. ఏబీ స్విచ్‌లు, వేలాడుతున్న వైర్ల సమస్య తీవ్రంగా ఉందని ఎవరూ పట్టించుకోవడం లేదని కాగజ్ మద్దూర్ సర్పంచ్ శివకుమార్‌తో పాటు మిగతా సభ్యులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి నిధులు ఎలాంటి అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలో తీర్మానం చేసుకోవాలని పీఆర్‌ఏఈ స్వామి దాస్ సర్పంచ్ తెలిపారు. మన ఊరి - మనబడి పనుల బిల్లులు రావడంలేదని సభ్యులు అన్నారు. పెద్దచింతకుంట, రామచంద్రపూర్ కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని తహసీల్దార్‌ని సర్పంచ్‌లు శివకుమార్, శ్రీశైలం కోరారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. మండల ప్రజాపరిషత్ స్థలం కబ్జాకు గురి కాకుండా వెంటనే సర్వే చేసి కాపాడాలన్నారు. సర్పంచ్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. జక్కపల్లిలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశా రు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఈ సమస్యలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 18 ఏళ్ల నిండిన వారు 12 తేదీలోపు ఓటరుగా నమో దు చేసుకునేలా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు నిర్వహణకు సంబంధించిన ఖర్చులు త్వరలో వస్తాయని ఎంపీడీఓ సభ్యులకు తెలిపారు. వర్షాలతో కొట్టుకుపోయిన చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టిన బిల్లులు ఇప్పించాలని సర్పంచ్‌లు కోరారు. కొండాపూర్ - నత్తయ్యపల్లి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ సిబ్బంది సభ దృష్టికి తీసుకువచ్చారు. ఐసీడీఎస్ సిబ్బంది సభ్యులతో పోషక మహోత్సవాల సందర్భంగా పౌష్టికాహారం అందేలా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మిషన్ భగీరథ డీఈ ప్రవీణ్ కుమార్ సర్పంచ్‌లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మార్టిన్ లూథర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్‌రావు, మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో, పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో ..



పెద్దశంకరంపేటలో కృష్ణ తులాభారం



తూప్రాన్ గీతా మందిరంలో..



చేగుంట కృష్ణవేణి పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు



రామాయంపేటలోని మంజీరా విద్యాలయంలో ..



హవేళీఘనపూర్(మెదక్): తిమ్మానగర్‌లో..

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత



కౌడిపల్లి(నర్సాపూర్): తునికి అంగన్‌వాడీ కేంద్రంలో..



కాళ్లకల్ అంగన్‌వాడీ కేంద్రంలో ..



చిరుధాన్యాల ఉపయోగాలను వివరిస్తున్న ఏఎన్‌ఎం అరుణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మహిళలు పోషకాహారం భుజిస్తేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, రక్తహీనత బారీన పడకుండా ఉంటారని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. బుధవారం ఆమె మండల కేంద్రంతో పాటు, చిట్కుల్, గంగారం, బండపోతుగల్, ఫైజాబాద్, అజ్జమర్రి, బద్యా తండా, చంద్రియా తండా, చండూర్ గ్రామాల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్‌లో డాక్టర్ ప్రియాంక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సక్కుబాయి, సర్పంచ్ మల్లేశ్, ఏఎన్‌ఎం స్వర్ణలత, వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు నాగరాణి, సుశీల, కృష్ణవేణి తదితరులున్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రమైన టేక్మాల్ సెక్టార్ -1 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, నాయికోటి సుప్రజాభాస్కర్, అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మి, రాజేశ్వరి, ఆశవర్కర్ యాదమ్మ తదితరులు ఉన్నారు.

తునికిలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవంలో ఐడీసీఎస్ మండల సూపర్‌వైజర్ లక్ష్మి, ఏఎన్‌ఎం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ అభియాన్‌పై అవగాహన

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం గ్రామ సబ్ సెంటర్ ఆవరణలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం అరుణ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. మిల్లెట్‌లతో తయారుచేసిన ఆహార పదార్థాలు తినడం వల్ల కలిగే లాభాలతో పాటు శానిటైజేషన్ గురించి వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ ఉజ్వలరాణి, గ్రామ కార్యదర్శి కవిత, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, లలిత, రాజమణి, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మనోహరాబాద్(తూప్రాన్): సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని కూచారం గ్రామ శివారులోని కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో 100 డయల్‌ను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో షీ టీమ్, పోలీస్ కళాబృందం, కరస్పాండెంట్ కృష్ణతేజ, పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన తన సిబ్బందితో కలిసి పాపన్నపేట జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింలు, లెక్చరర్లు, ఏఎస్‌ఐ సంగన్న పోలీసులు పాల్గొన్నారు.

గురువులకు ప్రత్యేక గౌరవం

నర్సాపూర్: సమాజంలో గురువులకు ప్రత్యేక గౌరవం ఉంటుందని లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రామకృష్ణరెడ్డి చెప్పారు. స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబంధు ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి నియోజకవర్గంలోని పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెంకడ్ వైస్ గవర్నర్ అమర్‌నాథ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు రాఘవేందర్‌రావు, ఆంజనేయులుగౌడ్, అశోక్‌కుమార్, శ్రీకాంత్, జైపాల్, బుచ్చేష్ యాదవ్, శ్రీధర్‌గుప్తా, ఎంఈఓ బుచ్చేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

రామాయంపేట(మెదక్): పట్టణంలోని హరిజనవాడ వద్ద, ప్రగతి ధర్మారం ఎక్స్ రోడ్డుపై పడ్డ గుంతలను బుధవారం అంబేడ్కర్ యూత్ సభ్యులు శ్రమదానం చేసి పూడ్చివేశారు.

ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- కొల్చారం సర్వసభ్య సమావేశంలో నగానికి పైగా సభ్యుల గైర్హాజరు



మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

కొల్చారం(నర్సాపూర్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో డెంగీ, మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతున్న తరుణంలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ మంజుల సూచించారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి 21 సర్పంచ్‌లు, 9 మంది ఎంపీటీసీలు హాజరు కావాలి. కానీ సగం మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివారు. ఏపీఓ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. వైద్యాధికారి రమేశ్ మాట్లాడుతూ.. పొలాల్లో విద్యుత్ వేలాడుతున్నా.. వాటిని సరిచేసే విషయంలో ట్రాన్స్‌కో అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో మూగజీవాలు మృతి చెందుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీడీఓ గణేశ్ రెడ్డి, తహసీల్దార్ గఫర్ మియా, సర్పంచ్‌లు గోదావరి, సంతోష, మాధవి, కిష్టయ్య, ఎంపీటీసీలు ఎల్లయ్య, పీఏసీఎస్‌ల చైర్మన్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌ను తొలగించాలని తీర్మానం



తీర్మానపత్రం సూపర్‌వైజర్‌కు అందిస్తున్న నాయకులు

టేక్మాల్(మెదక్): మండలంలోని వేల్పుగొండ పంచాయతీ పరిధిలోని బోల్లికుంట తండాలో మినీ అంగన్‌వాడీ సెంటర్ టీచర్‌ను తొలగించి నూతన టీచర్‌ను నియమించాలని సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. తండాలోని అంగన్‌వాడీ టీచర్ స్థానికంగా ఉండకుండా నెలలు గడుస్తున్నా.. విధులకు రావడంలేదని, చిన్నారులకు గర్భిణులు, బాలింతలకు ఎటువంటి సేవలు అందడం లేదని తెలిపారు. నూతన అంగన్‌వాడీ టీచర్‌ను నియమించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మకు తీర్మాన కాపీని అందించారు. ఇందులో సర్పంచ్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వార్డు సభ్యులు ఆనందం, తాండా పెద్దలు శంకర్ నాయక్, కిషన్‌నాయక్, రాంసింగ్, నర్సింలు, లక్ష్మణ్, సంతోష్‌నాయక్, రాంజీ నాయక్, హరి నాయక్, యువకులు ప్రకాశ్, గణపతి, తుకారాం, సురేశ్, రెడ్యా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కుంగిన జీపీ బిల్డింగ్ పునాది



శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి చెన్నాపూర్‌లో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవన పునాది కుంగింది. చెన్నాపూర్ నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేసింది. 15 రోజుల క్రితం నిర్మించిన పనుల్లో నాణ్యత లేకపోవడంతో కుంగిపోయిందని గ్రామస్తులు ఆరోపించారు.

◆ పత్రాల అందజేత

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గూడూర్ గ్రామంలో శ్రీ గురుపీఠం నిర్మాణంతో కొత్తశోభ సంతరించుకొనుందని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. శ్రీ గురుపీఠం నిర్మాణానికి ముందుకొచ్చిన హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ తన పట్టా భూమి 16 గుంటలు బుధవారం గురుపీఠం చారిటబుల్ ట్రస్టుకు రిజిస్ట్రేషన్ చేశారు. అందుకు సంబంధించిన పత్రాలను మేనేజింగ్ ట్రస్టి, వేద పండితుడు, శాస్త్రుల వెంకటేశ్వరశర్మకు అందజేశారు. కార్యక్రమంలో దేవాదత్తశర్మ, సూర్యకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బిక్షపతియాదవ్ ఉన్నారు.

◆ విద్యార్థులు పస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): విద్యా సంస్థలకు ప్రభుత్వం బుధవారం ఇచ్చిన ఆప్షన్ హాలిడే అకస్మాతుగా రద్దు కావడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందక పస్తులు ఉన్నారు. పాఠశాలలకు హాలిడే కావడంతో అక్షయపాత్ర నుంచి మధ్యాహ్న భోజనం సరఫరా కాలేదు. దీంతో కొందరు పస్తులుంటే.. మరికొందరు వారి ఇళ్లకు వెళ్లి భోజనం చేసి వచ్చారు. మండలంలో 27 పాఠశాలలకు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తుండగా బుధవారం ఆయా పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందలేదు.

◆ నిధులు మంజూరు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ఉమ్మడి మండలంలోని 33 గ్రామ పంచాయతీలతో పాటు రెండు మధిర గ్రామాలకు రూ.15 లక్షల సీఎం స్పెషల్ డెవలప్ ఫండ్ ద్వారా నిధులు మంజూరైనట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. బుధవారం మండలంలోని సర్పంచ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతిగౌడ్, నర్సమ్మ, దయాకర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

భారీ వర్షాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- కాలనీల్లో వర్షం నీరు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



పట్టణంలోని కాలనీలో నీట మునిగిన కారు

తూప్రాన్: భారీ వర్షాలతో పట్టణంలోని పలు కాలనీల్లో వర్షపునీరు నిల్వడంతో కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. పట్టణంలోని దేవి గార్డెన్ పక్కన కాలనీలోకి రెండు రోజులుగా భారీ వరద వచ్చి చేరిందన్నారు. దీంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఇంటి ఎదుట నిలిపిన కార్లు, బైకులు మునిగిపోయాయి. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండంలో ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో పది పెంకుటిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. తూప్రాన్ మీదుగా కిష్టాపూర్, గుండ్రెడ్డిపల్లి మార్గాల్లో హల్దీవాగు పొంగి పొర్లుతుంది. ఫలితంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.